# తిరుగుబాటు



రాంకుమార్ ఎంతో సంతోషంగా ఉన్నాడు. చాలా రోజుల తరువాత తెలుగు సినిమా చూస్తున్నందుకు అదీ రూమ్మేట్లతో కలసి! ఢిల్లీలో రెండేళ్ళు ఉండటంతో సినిమాలకి మొహం వాచిపోయాడీ యువకుడు. బెంగుళూరులో మొదటిసారి తెలుగు సినిమా చూడబోతున్నాడు.

ఇంతలో సిటీ బస్సొచ్చేసింది. ఒక్కసారిగా ఉసూరనిపించింది. రాంకుమార్‌కి – బస్‌లో జనసందోహాన్ని చూసి. "మూడు స్టాపు లేగా" అన్నారు స్నేహితులు. సామ దండోపాయాలుపయోగించి ఎలాగోలా ముగ్గురూ బస్సెక్కారుగానీ ఊపిరి పీల్చుకుందామంటే గాలీ, టికెట్ తీసుకుందామంటే కండక్టరూ – లేవు, కాదు, లేరు, కాదు, గాలి లేదు, కండక్టరు దగ్గర్లో లేడు. ఇంకొంచెం ముందుకెళ్ళాక "హమ్మయ్య" అనుకున్నారు ముగ్గురూ, దిగిపోతున్న జనాల్ని చూసి. ఇంకో నాలుగంగుళాలు దాటి బస్ మళ్ళీ ఆగిపోయింది. "పోనీవయ్యా" అరిచాడు రాంకుమార్ స్టూడెంట్ ధాష్టీకం చూపిస్తూ. "చెకింగ్, చెకింగ్" వినిపించెకింగ్ ఇన్‌స్పెక్టర్ రానే వచ్చాడు. రాంకుమార్ "మేమెక్కేటప్పుడు బాగా రష్‌గా ఉంది. కండక్టర్ టికెట్ ఇవ్వలేదు" అని చెప్పాడుగానీ ప్రయోజనం లేకపోయింది. "కదితే ఫైను కట్టండి, లేదా పోలీస్ స్టేషన్‌కి రండి." కన్నడంలో కఠోరంగా అరిచాడు చెకింకరుడు. జేబులో చెయ్యి పెట్టగానే పక్కవాళ్ళు గగ్గోలు పెట్టాలు– "బాబూ మీరు ఫైను కడతారు బాగానే ఉంది, మా గతేం కాను, మేం కట్టుకోలే"మని విజయమో పోలీసులో కలిసి తేల్చుకుందామనుకున్నారు స్నేహితులు. ఇంతలో ముందుకు పదమంటూ తొయ్యటం ఆరంభించాడు చెకింగ్ వాడు. ఢిల్లీలో ప్రైవేట్ బస్సులుండటం చేత అక్కడి బస్సుల్లో కండక్టర్లది లారీలో క్లీనర్ల స్థాయి కొంచెం స్టేటస్ ఎక్కువైనా చెకింగ్‌వాడు తనని నెట్టటం రాంకుమార్‌కి నచ్చలేదు. "ఎందుకండీ తోస్తారు? మేమేం పారిపోం" అన్నాడు. దానికి జవాబుగా ఇంకొంచెం నెట్టాడు చెకింగ్ కింగ్. కాలర్ కూడా పట్టుకున్నాడు. పల్నాటి పౌరుషం పొడుచుకొచ్చింది. చెకింగ్‌వాణ్ని గట్టిగా వెనక్కి తోశాడు రాంకుమార్. జనం చప్పట్లు కొట్టారు. రాంకుమార్‌కి సంతోషం, చెకింగ్‌వాడికి అవమానం కలిగాయి. "నన్నే తోస్తావా? నీ దగ్గర ఫైను కాదు. పోలీసులకి పట్టిస్తాను" అరిచాడు. రాంకుమార్‌కి భయం వేసింది. ముందూ వెనకా చూశాడు. జనమే. చెకింగ్ ఇన్‌స్పెక్టర్ వెనకాల డోర్ ఆహ్వానిస్తూ కనిపించింది. కంటికి కనిపించనంత వేగంతో కదిలి చెకింగ్ వాడి ముక్కు మీద రెండు గుద్దులు గుద్ది హైజంప్ చేసి రోడ్డు మీదకి పరిగెత్తాడు. పరిగెత్తి పట్టుకోటం చేతగాని బస్సు డ్రైవర్. మిగిలిన ఇన్‌స్పెక్టర్లు "దొంగ, దొంగ" అని అరిచినా, ఆటో ఎక్కి సమయస్ఫూర్తితో పలాయనం చిత్తగించాడు రాంకుమార్.

ఇదీ ముగింపు. ఇక మిగిలింది ముక్తాయింపు. మళ్ళీ థియేటర్‌లో తరువాతి షోకి కలసిన స్నేహితులు చెప్పిందేమంటే "భంగపడ్డ చెకింగాసురుడు కోప్పడ్డాడు. బస్సులో అందర్నీ పోలీసుల దగ్గరికి తీసుకెళ్తానని బెదిరించాడు. భయపడ్డ ఓ యువతి వెళ్ళిపోబోగా అడ్డగించాడు. ఆడపిల్ల చెయ్యి పట్టుకుని "అసభ్యంగా ప్రవర్తించినందుకు" బస్సులో జనాల చేత దెబ్బలూ, బయటి జనాల చేత తిట్లు తిన్నాడు – ది గ్రేట్ చెకింగ్ చలపతి."

రాంకుమార్‌కి సంతోషం మళ్ళీ కలిగింది.

– పురుషోత్తం యడవల్లి


## రూ. 2,50,000/-లు విలువగల బహుమతులు గెలుపొందండి

| | | |
|---|---|---|
| | | |
| | | |
| | | |

ప్రత్యేక బహుమతి:
హీరో హోండా
మోటార్ సైకిల్ (లేదా)
చేతక్ స్కూటర్ (లేదా)
కలర్ టి.వి.

| | | |
|---|---|---|
| 8 | 13 | 6 |
| 7 | 9 | 11 |
| 12 | 5 | 10 |

కన్సోలేషన్ బహుమతులు:
మ్యూచువల్ బెనిఫిట్ పథకము క్రింద కెమేరా, టూ-ఇన్-వన్, ట్రాన్సిస్టర్, శారీస్, రిస్ట్‌వాచ్.
పై ఉదాహరణలోవలె కంప్ట్ పోస్ట్‌కార్డ్ / ఇన్‌లాండ్/ఎన్వెలప్‌పై 9 గడులను రూపొందించండి. నిలువుగా, అడ్డముగా, ఏటవాలుగా ఎటు కూడినా మొత్తం 33 వచ్చేలా 7 నుండి 15 వరకుగల అంకెలను వాడండి. ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. మీ ఎంట్రీలను కంప్ట్ పోస్ట్‌కార్డ్ / ఇన్‌లాండ్/ఎన్వెలప్‌పై వ్రాసి ఆర్డినరీ మెయిల్ ద్వారా 10 రోజులలోగా పంపండి. ముందుగా చేరిన 10 ఎంట్రీలకు టైటాన్ వాచ్ గోల్డెన్ చైన్ బహూకరించబడును.

**SANDEEP TRADERS (W-2)**
POST BOX No: 14, NEW DELHI-110008